بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 07.06.2024 (Telugu)**

# బీరె మఊనా సంఘటన పరిస్థితుతులు వివరాల ప్రస్తావన
# ప్రపంచ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అహ్మదీయులకు ప్రత్యేకంగా దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 07.06.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ఈ సరియ్య (యుద్ధ) నేపథ్యం గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. సులైమ్, ఘత్ఫాన్ తెగలు అరబ్ దేశ మధ్య భాగంలో ఎత్తైన ప్రాంతం నజద్‌లో నివాసముండే వారు. ముస్లింలకు వ్యతిరేకంగా మక్కా ఖురైష్‌తో మిత్రుత్వ సంబంధాలు కలిగి ఉండిరి. బనూ ఆమిర్ తెగకు చెందిన ఒక నాయకుడు అబూ బరా ఆమిరి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చెను. అతనికి ఎంతో నమ్రత, అప్యాయతతో ఇస్లాం సందేశం వారు స.అ.స. అందించిరి. అతడు బాహ్యంగా ఎంతో ఉత్సాహం, శ్రద్ధతో వారి స.అ.స. ఉపన్యాసంను విన్నాడు. కాని ఇస్లాం స్వీకరించలేదు. అనంతరం ఇతడు వారి స.అ.స.తో ఇట్లు వేడుకొనెను. నజద్ ప్రజలకు ఇస్లాం సందేశం అందించుటకు మీరు కొందరు అనుచరులను పంపండి. మీ స.అ.స. సందేశంను వారు రద్దు చేయరనే నమ్మకం నాకుంది. నాకు నజద్ ప్రాంత వాసులపై నమ్మకం లేదని వారు స.అ.స. బుదులిచ్చిరి. అబూబరా రక్షణకు నమ్మకం కలిగించెను. అతడు ఒక తెగకు నాయకుడైనందున, పలుకుబడి గల వ్యక్తి అయినందున వారు స.అ.స. అతని మాటను నమ్మి, అనుచరుల ఒక బృందంను నజద్ వైపునకు పంపిరి. బుఖారి (హదీసు పుస్తకం)లో ఇట్లు గలదు. రాల్ మరియు జక్వాన్ మొదలగు తెగల కొందరు ప్రజలు ఇస్లాంను వ్యక్తపరచి తమ జాతిలో ఇస్లాం శత్రువులకు విరుద్ధంగా సహాయం కొరకు తమ విన్నపంను వారి స.అ.స.కు తెలియచేసిరి. కావున వారు స.అ.స. ఒక బృందంను పంపిరి. అబూబరా కూడ వారితో కలిసి వచ్చి ఉండవచ్చును. సారాంశమేమనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాలుగు హిజ్రి సఫర్ నెలలో మున్జిర్ బిన్ అమర్ (రజి) నాయకత్వంలో 70 మంది అనుచరుల ఒక బృందంను పంపిరి. వీరిలో అందరికందరు పవిత్ర ఖుర్ఆన్ కంఠస్తులే ఉండిరి.

ఇస్లాం సందేశం అందించుటకు మరియు ఇస్లాం ప్రచార పవిత్ర పనిని ముందుకు సాగించుటకే

వారు స.అ.స. ఇంత పెద్ద నిర్ణయం తీసుకొనిరి.

ఈ యుద్ధంనకు సంబంధించిన వివరాలలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన ఒక ఉత్తరం గురించి ప్రస్తావన కూడ లభిస్తుంది. దానిని వారు స.అ.స. ఆమిర్ బిన్ తుఫైల్ పేరున వ్రాసిరి. హజ్రత్ హరామ్ బిన్ మల్‌హాన్ (రజి) తమ ఇద్దరు సహచరులు అనగా హజ్రత్ జైద్ బిన్ కాబ్ (రజి) మరియు మున్జిర్ బిన్ ముహమ్మద్ (రజి) తో కలిసి వారి స.అ.స. ఉత్తరం తీసుకొని ఆమిర్ బిన్ తుఫైల్ వద్దకు చేరుకొనిరి. వారు మొదట్లో దాంబికంగా మంచిగానే ఆహ్వానించారు. కాని హజ్రత్ హరామ్ బిన్ మల్‌హాన్ (రజి) ప్రచారం మొదలు పెట్టగానే అక్కడున్న ప్రజలు తమ దుష్ట మనస్తత్వంను ప్రదర్శిస్తు ఈ అమాయక ప్రతినిధిని వెనుక నుండి బర్ఛీతో దాడి చేసి హత్య చేసిరి. అప్పుడు హజ్రత్ హరామ్ బిన్ మల్‌హాన్ (రజి) నోట ఇటువంటి పదాలు వెలువడెను. اَللّٰہُ اَکْبَرُ فُزْتُ وَرَبِّ الْکَعْبَۃِ అనగా అల్లాహ్‌యే అందరికంటే గొప్పవాడు. కాబా యజమాని ప్రమాణంగా నేను సఫలమైనాను. ఆమిర్ బిన్ తుఫైల్ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిని చంపడంతో ఆగక మిగిలిన ముస్లింలపై దాడి చేయాలని అతడు బనూ ఆమిర్ తెగ ప్రజలను రెచ్చగొట్టెను. కాని వారు నిరాకరించిరి. అప్పుడతడు సులైమ్ తెగలోని బనూ రాల్, జక్వాన్ మరియు అసియ మొదలగు వారితో కలిసి ముస్లింల ఈ చిన్నపాటి నిస్సహాయ బృందంపై దాడి చేసెను. ఆ మూర్ఖులకు ముస్లింలు ఇట్లు చెప్పిరి. మేము మీతో యుద్ధం చేయుటకు రాలేదు. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరపున మీతో యుద్ధం చేయుటకు రాలేదు, మరొక పని మీద వచ్చాము. కాని వారు ఒక్క మాట వినకుండా అందరిని నరికి హత్య చేసిరి.

ఈ సరియ్యాలో హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైరహ్ (రజి) అమరులైన ప్రస్తావన ఇట్లు లభిస్తుంది. హజ్రత్ అబూబక్ర్ (రజి) ద్వారా స్వతంత్రత పొందిన బానిస వీరు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబక్ర్ (రజి) తో కలిసి మదీనాకు వలస వచ్చిన సత్కారము కూడ వీరికి లభించినది. వీరు కూడ బీరె మఊనా సంఘటనలో అమరులైరి. వీరి గురించి ఆమిర్ బిన్ తుఫైల్ ఇట్లు తెలిపెను. హత్యకు గురైన తర్వాత ఆమిర్ బిన్ ఫుహైరహ్ (రజి) ఆకాశం వైపు లేపబడిరి. ఆకాశం వారికి మరియు భూమికి మధ్యలో నుండెను. అనంతరం వారు భూమిపై దించబడిరి.

అతడింకా ఇస్లాం స్వీకరించకముందే అతడీ దృశ్యం తిలకించెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వీరి సమాచారం అందెను. వారు హత్యకు గురైన విషయంను అనుచరులకు తెలిపిరి. ఇట్లనిరి. మీ సహచరులు అమరులైనారు. వారు తమ దేవునితో ఇట్లు వేడుకొనిరి. ఓ మా అల్లాహ్! మా గురించి మా సోదరులకు అందించుము. మేము నీతో సంతోషించాము. నవ్వు మాతో సంతోషించావు. కావున అల్లాహ్ తఆలా దీని గురించి సమాచారం అందించెను.

హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైరహ్ (రజి)ను షహీద్ చేసిన వ్యక్తి జబ్బార్ బిన్ సల్మా తర్వాత ఇస్లాం

స్వీకరించారు. వారిట్లు తెలిపిరి. నన్ను ఇస్లాం వైపు ఆకర్షించిన విషయమేమనగా నేను ఆమిర్ బిన్ ఫుహైరహ్ రజియల్లాహు అన్‌హును షహీద్ చేసినప్పుడు వారి నోట నిస్సంకోచంగా ఇట్లు వెలువడెను. فُزْتُ وَرَبِّ الْكَعْبَةِ అనగా అల్లాహ్‌యే అందరికంటే గొప్పవాడు. కాబా యజమాని ప్రమాణంగా నేను సఫలమైనాను. ఈ పదాలు నా హృదయంలో దిగిపోయెను. నేను ఆలోచనలో పడ్డాను. తుదకు ఈ పదాల భావమేమిటి? తర్వాత ప్రజలతో నేను దీని భావం అడిగాను. దైవ మార్గంలో ప్రాణాలర్పించడంను అన్నిటి కంటే పెద్ద సఫలంగా ముస్లింలు భావిస్తారని నాకు తెలిసినది. ఈ విషయం నా మనసును ఎంతగా ప్రభావితం చేసెననగా నేను ఇస్లాంను స్వీకరించాను.

ఈ సరియ్యలో పాల్గొన్న గౌరవ అనుచరులందరి పేర్లు చరిత్ర పుస్తకాలలో లభించవు. కాని అమరులైన సుమారు 29 గౌరవ అనుచరుల పేర్లు లభిస్తాయి. మొత్తమ్మీద ప్రాణాలతో మిగిలిన అనుచరుల గురించి వివరాలు లభిస్తాయి. అనగా సరియ్యలో పాల్గొన్న ఇద్దరు అనుచరులు హ్రజత్ అమర్ బిన్ ఉమయ్య జమ్రీ (రజి) మరియు మున్జిర్ మిన్ ముహమ్మద్ (రజి). మున్జిర్ యుద్ధం చేస్తూ అమరులైరి. ఆమిర్ బిన్ తుఫైల్ తన తల్లి తరపున ఒక బానిసకు స్వతంత్రత కల్పించాలని కోరిక కోరుకొనెను. ఆ కోరిక వలన, హ్రజత్ అమర్ (రజి) ముజిర్ తెగకు చెందినందున అరబ్ ఆచారం ప్రకారం వారి నుదుటి కొన్ని వెంట్రుకలను కత్తిరించి వారికి స్వతంత్రత కల్పించాడు. అక్కడి నుండి బయలు దేరిన తర్వాత హ్రజత్ అమర్ బిన్ ఉమయ్య (రజి) ఒక చోట బనూ ఆమిర్ లేదా బనూ సులైమ్ తగస్తులైన ఇద్దరు వ్యక్తులను హత్య చేసిరి. వాస్తవానికి ఆ రెండు తెగలతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఒప్పందం ప్రకారం శాంతి ఒప్పందం కుదుర్చుకొని ఉండిరి. ఈ విషయం అమర్ (రజి) కు తెలియదు. కావున వారు స.అ.స. వారికి నష్ట పరిహారం చెల్లించిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి స.అ.స. అనుచరులకు (రజి) సంఘటన మరియు బీరె మఊనా సంఘటన సమాచారం ఒకే సమయంలో అందినది. వారికి స.అ.స.కు తీవ్ర దుఃఖం కలిగినది. ఇంత దుఃఖం వారికి ఇంతకు ముందు లేదా తర్వాత ఎన్నడు కలుగలేదు.

అధికంగా పవిత్ర ఖుర్ఆన్ కంఠస్థులైన సుమారు 80 మంది అనుచరులు ఇలా కుట్రపూరితంగా అకస్మాత్తుగా హత్యకు గురికావడం స్వయనా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు 80 మంది కుమారులు మరణించిన వార్తకు సమానంగా ఉండెను. కాని ఇస్లాంలో ఎట్టి పరిస్థితిలోనైనా సహనం పాటించాలనే ఆదేశం గలదు. సమాచారం విన్న తర్వాత వారు స.అ.స. **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్** చదివిరి. కొంచెం సమయం మౌనం పాటించి ఇవన్నీ అబూఆమిర్ పనులని, లేనిచో నేను వారిని పంపుటకు సిద్ధంగా లేకుంటినని అనిరి.

రజీ, బీరె మఊనా సంఘటనల తర్వాత వారు స.అ.స. ఒక నెల రోజుల వరకు ప్రతి రోజు ఉదయం నమాజ్‌లోని ఖియామ్ (రుకు రత్వాత నిలబడినప్పుడు) ఎంతో దుఃఖంతో రాల్, జక్వాన్,

అసియ మరియు బనూ లిహ్యాన్ తెగల పేర్లను పలుకుతు అల్లాహ్ తఆలా ఆస్థానంలో ఇట్లు దుఆ చేస్తుండిరి. ఓ నా అల్లాహ్! నువ్వు మా స్థితిపై దయ చూపుము. ఇస్లాం శత్రువుల చేతులను నిలువరించుము. నీ ధర్మంను అంతమొందించుటకు వారెంతో క్రూరంగా, కఠినంగా అమాయక ముస్లింను హత్య చేస్తున్నారు.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాలస్తీనా పీడితుల కొరకు దుఆలు కొనసాగించండని తరచుగా నేను పిలుపునిస్తుంటాను. క్రూరులను అల్లాహ్ తఆలా త్వరగా శిక్షించుగాక! ఈ అనుచరులను హత్య చేసినట్లే ఈ అమాయకులు కూడ హత్యకు గురవుతున్నారు. మోసం చేస్తూ ఒకసారి ఒక ప్రాంతానికి మరొక సారి మరో ప్రాంతానికి పంపతున్నారు. తర్వాత అక్కడ కూడ బాంబులు విసురుతారు. అల్లాహ్ తఆలా కరుణించుగాక!

ప్రపంచ సాధారణ స్థితి కొరకు కూడ దుఆ చేయండి. ప్రపంచం ఎంతో వేగంగా వినాశనం వైపు దూసుకెళ్తున్నది. యుద్ధ సమీకరణాలు పెరుగుతు పోతున్నవి. యుద్ధ దుష్ప్రభావాల నుండి, దాని నష్టం నుండి అహ్మదీయులను అల్లాహ్ తఆలా రక్షించుగాక! పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు కూడ ప్రత్యేకంగా దుఆ చేయండి. ప్రస్తుతం వారి కొరకు కూడ కష్టాలు పెరుగుతున్నవి. అల్లాహ్ తఆలా కరుణించుగాక! క్రూరుల నుండి వారికి మోక్షం ప్రసాదించుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*